పరిశ్రమల సిఎస్ఆర్ 20 లక్షల నిధులతో సిసి రోడ్ల నిర్మాణం

ఎమ్మెల్యే జీఎంఆర్

నవతెలంగాణ - గుమ్మడిదల



మండల పరిధిలోని గుమ్మడిదల గ్రామంలో బొంతపల్లి పరిశ్రమల సిఎస్ఆర్ 20 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మండల ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఉన్నటువంటి పరిశ్రమల సహకారంతో గ్రామాలలో మిగిలిపోయిన సిసి రోడ్లు తదితర పనులను పూర్తి చేస్తామని అన్నారు కార్యక్రమంలో జడ్పిటిసి కుమార్ గౌడ్, ఎంపీడీవో ఉమాదేవి, ఎంపిటిసిలు చిదు పద్మ కొండల్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, సద్ది విజయభాస్కర్ రెడ్డి, మండల అధ్యక్షుడు షేక్ హుస్సేన్, తాజా మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, మాజీ వార్డు సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

మెదక్

శుక్రవారం | 14 జూన్ 2024 | www.navatelangana.com

సర్కార్ బడుల్లో మెరుగైన విద్య బోధన

నవ తెలంగాణ - న్యాల్‌కల్



సర్కార్ బడుల్లో విద్యార్థుల కోరకు మంచి విద్యాబోధన అందేలా కృషి చేస్తామని మీర్జాపూర్ (బి) పాఠశాల హెచ్ఎం విజయ కుమారి అన్నారు . గురువారం మిర్జాపూర్ (బి) ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను అందజేశారు . ఈ కార్యక్రమంలో హెచ్ఎం మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల కొరకు మంచి సౌకర్యాలతో ఉచిత పాఠ్యపుస్తకాలు , మధ్యాహ్న భోజనం , యూనిఫాంలను కూడా పంపిణీ చేస్తుందన్నారు . బడి బయట ఉండకుండా ప్రభుత్వ పాఠశాలను చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హరిణిత , విద్యార్థులు ఉన్నారు..

పాఠ్యపుస్తకాలకు బ్రేక్...

తిరిగిచ్చేదెప్పుడో..



- ముందు మాటలో మాజీ సీఎం, మంత్రుల పేర్లు
- పుస్తకాలు పంపిణీ చేశాక తెల్సుకున్న తప్పిదం
- విద్యా శాఖ నిర్లక్షం...విద్యార్థులకు శాపం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

పాఠ్యపుస్తకాలు చేతికందే వేళ బ్రేక్ పడింది. పాఠశాలల పున:ప్రారంభం రోజున్నే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేశారన్న సంతోషం ఒక్క పూటలోనే ఆవిరైంది. విద్యార్థుల చేతికందిన పుస్తకాల్ని కాస్త తిప్పేసి చూస్తే ముందు మాటలో మాజీ సీఎం, మాజీ విద్యా శాఖ మంత్రులు, అధికారి పేర్లు ఉండడంతో అందరూ ఆవాక్కయ్యారు. ప్రభుత్వం మారినా సీఎం, మంత్రుల పేర్లు మార్చకుండా పుస్తకాల్ని ముద్రించడం ఏమిటని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. విద్యా శాఖ ఉన్నతాధికారుల నిర్లక్షం కాస్త విద్యార్థులకు శాపంగా మారిందని విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. పాఠశాలలు తెరిచి పుస్తకాలిచ్చిన తర్వాత వాటిని తిరిగి తీసుకుంటున్నారు. పాత వాళ్ల పేర్లు మార్చి కొత్త వాళ్ల పేర్లు చేర్చడం కోసం పునర్ ముద్రణ చేసి తిరిగి విద్యార్థులకు పంపిణీ చేయాలి. అప్పటి వరకు విద్యార్థులకు పాఠ్యాంశాల బోధన కుంటు పడుతుందని పలువురు ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.

ముందు మాటలో పాత మ్యాటర్

పాఠ్యపుస్తకాల ముద్రణలో విద్యా శాఖ ఉన్నతాధికారులు చేసిన తప్పిదం వివాదస్పదంగా మారింది. పాఠ్యపుస్తకాల్లో ముందు మాట పేజీలో ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు, పూర్వపు విద్యాశాఖ మంత్రులు కడియం శ్రీహరి, గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డితో పాటు విద్యా శాఖ ఉన్నతాధికారి రంజిత్ ఆర్ ఆచార్య పేర్లు ఉన్నాయి. ప్రభుత్వం మారినందున ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి, విద్యాశాఖ మంత్రి, అధికారి పేర్లు పెట్టి పుస్తకాల్ని ముద్రించాలి. కానీ..! ఉన్నతాధికారులు గమనించకుండానే పాత పేర్లతోనే కొత్త పుస్తకాల్ని ముద్రించారు. పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో తప్పిదాన్ని గమనించిన తర్వాత వాటిని తిరిగి ముద్రించాలని విద్యార్థుల నుంచి తీసేసుకుంటున్నారు.

సమయం వృధా...అదనపు ఖర్చు

పాఠ్యపుస్తకాల ముద్రణలో దొర్లిన చిన్నపాటి తప్పిదం వల్ల సమయం వృథా కావడమే కాకుండా అదనపు ఖర్చు కూడా తప్పదు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదువుకునే కోట్లాది మంది విద్యార్థుల కోసం 1వ వతరగతి నుంచి పదో తరగతి పాఠ్యపుస్తకాల్ని ముద్రించారు. గత సంవత్సరానికి సంబంధించిన సబ్జెక్టుల్లో పాఠ్యాంశాలేమీ మార్పులు చేర్పులు జరగలేదు. దీంతో అదే పద్దతిలో కొత్త పుస్తకాల్ని ముద్రణ కోసం ఇచ్చారు. పుస్తకాల ముద్రణ పూర్తవ్వగానే హైదరబాద్ నుంచి ఆయా జిల్లా కేంద్రంలోని గోదాములకు రవాణా చేశారు. డీఈఓలు పాఠ్యపుస్తకాల్ని దించుకున్నారు. స్థానికంగా ఆయా మండలాలకు ఆర్టీసీ, ఇతర వాహనాల్ని ఏర్పాటు చేసి పుస్తకాల్ని రవాణా చేశారు. అక్కడి నుంచి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆటోలు ఇతర వాహనాల్లో తీసుకెళ్లారు. పుస్తకంలోని ముందు మాట ఒక్క పేజీ కోసం మొత్తం పుస్తకాల్ని తిరిగి ముద్రించాల్సి రావడం వివాదంగా మారింది. సంగారెడ్డి డీఈఓ కార్యాలయంలోని గోదాం నుంచి ఆర్టీసీ కార్గో బస్సులతో పాటు డీసీఎంలు పెట్టి జిల్లాలోని 27 మండలాలకు రవాణా చేశారు. మెదక్, సిద్దిపేట డీఈఓలు సైతం జిల్లా కేంద్రం నుంచి ఆయా మండలాలకు పుస్తకాల్ని వాహనాల్లో పంపించారు. వాహనాల చార్జీలతో పాటు పుస్తకాలు లోడ్ అన్‌లోడ్ చేసినందుకు హమాలీ చార్జీలు చెల్లించారు. ఈ ఖర్చులన్నీ రెండింతలు కానుంది. జూన్ 12న విద్యార్థుల చేతికందిన పుస్తకాల్ని తిరిగి తీసుకుంటున్నారు. వాటిని తిరిగి హైదరబాద్‌కు చేరవేయడం, ముందుమాట పేజీని మార్చి తిరిగి కొత్త సీఎం రేవంత్‌రెడ్డి, విద్యా శాఖ మంత్రి, అధికారుల పేర్లు చేర్చడం జరగాలి. ఆ తర్వాత వాటిని తిరిగి విద్యార్థులకు పంపిణీ చేసేందేకు జిల్లా కేంద్రం, అక్కడి నుంచి మండలానికి చేరాలి. ఆ తర్వాత స్కూల్‌కు రవాణా చేస్తే వాటిని విద్యార్థులకు అందజేస్తారు. ఇదంతా పూర్తయ్యే సరికి జూన్ మాసం గడస్తుందని పలువురు ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. అధికారుల తప్పిదం వల్ల లక్షలాది మంది విద్యార్థులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజేష్‌కుమార్, ఎర్రోళ్ల మహేష్ పేర్కొన్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లాకు 20 లక్షల పుస్తకాలు

ఉమ్మడి మెదక్ జిల్లాకు 20 లక్షల పాఠ్యపుస్తకాలు అసరముంది. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట మూడు జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు ఇప్పటికే పాఠ్యపుస్తకాలు చేరాయి. సంగారెడ్డి జిల్లాలో 1వ తరగతి నుంచి పదో తరగతి వరకు లక్షా 20 వేల మంది వరకు విద్యార్థులు చదువుతున్నారు. పాత పుస్తకాలతో పాటు కొత్తగా ఈ ఏడాది 7.59 లక్షల పాఠ్యపుస్తకాలు కావాల్సి ఉంది. జిల్లాకు కావాల్సిన పుస్తకాలన్నీ కూడా మే చివరి వారంలోనే జిల్లాకు చేరాయి. వాటిని ఆయా మండలాలు, పాఠశాలల వారిగా రవాణా చేశారు. మెదక్ జిల్లాలో 6.10 లక్షల పుస్తకాలు, సిద్దిపేట జిల్లాలో 6 లక్షల పుస్తకాల వరకు అవసరముంది. ఈ రెండు జిల్లాలకు కూడా రాష్ట్ర విద్యా శాఖ సకాలంలోనే పుస్తకాల్ని రవాణా చేసింది. వాటిని ఆయా మండలాలకు అక్కడి నుంచి స్కూల్స్‌కు చేరవేశారు. వాటిని ఈ నెల 12 తేదీన విస్తృతంగా విద్యార్థులకు పంపిణీ చేశారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తన నియోజకర్గం పరిధిలోని రాయికోడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ స్కూల్‌లో పుస్తకాల్ని పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. వనపర్తి జిల్లా మక్తల్ ఎమ్మెల్యే గుర్తుపట్టిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా విషయం స్ప్రెడ్ అయ్యింది. పాఠ్యపుస్తకాల్ని వెనక్కు రప్పించాలని ప్రభుత్వం ఆదేశించడంతో డీఈఓలు వెనువెంటనే విద్యార్థులకు పంపిణీ చేసిన పుస్తకాల్ని తీసేసుకుంటున్నారు.

ఆశలకు పరీక్ష విధానాన్ని రద్దు చేయాలి

- ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలి
- సిఐటియు జిల్లా కార్యదర్శి జి. సాయిలు
- ఆశాల ధర్నాతో దద్దరిల్లిన కలెక్టరేట్



నవతెలంగాణ-సంగారెడ్డి

ఆశలకు పరీక్ష విధానాన్ని రద్దు చేయాలని, వారికి ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలని, ఆశలను వేధిస్తున్న అధికారులపై చర్య తీసుకోవాలని, పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి. సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక కేవల్ కిషన్ భవన్ నుండి ర్యాలీగా బయలుదేరి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశలపై కక్షగట్టి పరీక్ష విధానాన్ని తీసుకొచ్చే ప్రయత్నం చేసిందన్నారు. ఆశలకు అసలు పరీక్ష లేకుండానే ఉద్యోగం వచ్చిందని అన్నారు. ఆశలకు నెలల వేతనాలు రాక అనేక ఇబ్బంది పడుతున్నా ప్రభుత్వ మాత్రం పట్టించుకోకపోవడం చాలా దారుణం అని అన్నారు. ఆశలకు పని ఒత్తిడి ఎక్కువ కావడంతో అనేక ఇబ్బందులు పడుతున్నా ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల పైన చర్య తీసుకోవాలని అన్నారు. ఆశలకు అధికారుల వేధింపులు ఎక్కువగా అయ్యాయని ఆయన అన్నారు. ప్రస్తుతం మళ్ళీ లెప్రసీ సర్వే చేయాలని డిఎంహెచ్ఓ నుండి ఆదేశాలు ఇచ్చారని వెంటనే ఆపివేయాలని కోరారు. గతంలో సర్వే ఫార్మాట్ పేపర్స్ ఇచ్చేవారని, ఇప్పుడు ఆశ వర్కర్స్ కి జిరాక్స్ తీసుకోమని చెప్తున్నారని మండిపడ్డారు. పెండింగ్ బిల్లులు బ్యాంకు అకౌంట్లో చేరిన తర్వాతనే ఈ సంవత్సరము లెప్రసీ సర్వే చేపడతామని తెలియజేశారు. ఆశా వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కారం కానిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు యాదగిరి, మహిపాల్, విద్యాసాగర్, ప్రవీణ్, వరలక్ష్మి, వీరమని, విజయ, మంగ, గంగమణి, సునీత, రజిత, విజయ, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

- ఆశాలకు నష్టం కలిగించే ఎగ్జామ్స్ రద్దు చేయాలి
- సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట ఆశాల ధర్నా



నవ తెలంగాణ -సిద్దిపేట కలెక్టరేట్

ఆశాలకు నష్టం కల్గించే, ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరుతూ సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆశాలు అందజేశారు. ఆశాలకు ఎగ్జామినేషన్ రద్దు చేయాలని కోరుతూ గురువారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవధ్యక్షులు జి.భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతంలో 33 సంవత్సరాల నుంచి, మైదాన ప్రాంతంలో 19 సంవత్సరాల నుంచి పని చేస్తున్నారని. ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్రభుత్వ నిర్వహించిన అనేక శిక్షణల్లో పాల్గొన్నారని అన్నారు.రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం, ఆన్లైన్ పని చేయడం, బిపి, షుగర్, థైరాయిడ్ తదితర అన్నిరకాల జబ్బులను గుర్తిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులను ప్రజలకు అందజేస్తున్నారు అని తెలిపారు. జాగ్రత్తలు ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తున్నారు. వీటితో పాటు గర్భిణీ, బాలింతలు, చిన్న పిల్లలకు, ఇతర ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నారని కరోనా మహమ్మారి కాలంలో కరోనాను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించడం జరిగిందన్నారు. ఇన్ని పనులు నిర్వహిస్తూ, ఇంత సీనియారిటీ ఉన్న ఆశా వర్కర్లకు మళ్ళీ కొత్తగా ఎగ్జామ్స్ నిర్వహించి కొత్తగా ఆశాల జ్ఞాపకశక్తిని మళ్ళీ నిరూపించుకోవాలని చెప్పడం సమంజసం కాదన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే నిర్ణయాన్ని ముందుకు తెచ్చి అమలు చేయాలని చూసింది అన్నారు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఆశాలు పెద్దఎత్తున పోరాటాలు చేశారు . దీంతో ప్రభుత్వం వెనక్కి తగ్గిందని తెలిపారు. ఏఎన్ఎం ప్రమోషన్ లాంటి తదితర ఎలాంటి సౌకర్యాలు అందులో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశాలు అనేక సంవత్సరాల నుండి కనీస వేతనం రూ.26,000/-లు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. ఆశాలకు నష్టం కల్గించే ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని అన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సందర్భగా విధులు నిర్వహించిన ఆశాలకు డబ్బులు ప్రభుత్వము వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆశాల సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల, ప్రధాన కార్యదర్శి ప్రవీణ, ఆశా వర్కర్లు శ్యామల, శారద, బాలమణి, మాలతి, కవిత, సుజాత, బాలమణి వరలక్ష్మి నీరజ భూలక్ష్మి, శ్యామల, వసంత,మంజుల,కవిత, లక్ష్మీ పాల్గొన్నారు.

మినీ ట్యాంక్ బండ్ కట్టను ధ్వంసం చేసి వెంచర్‌కు రోడ్డు

- వెంచర్ అనుమతులను వెంటనే రద్దు చేయాలి
- రియల్ ఎస్టేట్ వ్యాపారులతో అధికారులు కుమ్మక్కు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్
- కలెక్టరేట్ ఏవో పరమేశ్వర్‌కి సీపీఐ(ఎం) వినతి



నవతెలంగాణ-సంగారెడ్డి

సదాశివపేట పట్టణంలోని ఉభ చెరువు (మినీ ట్యాంక్ బండ్) కట్టను ధ్వంసం చేసి రోడ్డు వేసిన వెంచర్ అనుమతులను వెంటనే రద్దు చేయాలని, ఉభ చెరువు (మినీ ట్యాంక్ బండ్) ను రక్షించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతిమేల మాణిక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కలెక్టరేట్ ఏవో పరమేశ్వర్‌కి సీపీఐ(ఎం) నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ ఉభ చెరువు 99 ఎకరాల విస్తీర్ణంలో ఉన్నదని, చెరువు పట్టణానికి అనుకొని ఉండడంతో పట్టణ ప్రజలకు అల్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు సదుద్దేశంతో పట్టణ సుందరీకరణలో భాగంగా రూ.5 కోట్లు ఖర్చుపెట్టి చెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్‌గా నిర్మించారాన్నారు. ప్రజలు ఉదయం సాయంత్రం వాకింగ్ చేస్తూంటారు. ఆహ్లాదకరమైన వాతావరణం కోసం ప్రజలు సాయంత్రం పూట మినీ ట్యాంక్ బండ్‌పైకి వచ్చి సేద తీరుతున్నారన్నారు. పట్టణ ప్రజలకు పెద్ద ఎత్తున ఉపయోగపడే ఉభ చెరువును కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమార్కులు ధ్వంసం చేశారన్నారు. చెరువు పక్కనే ఉన్న ప్లాట్ల వెంచర్‌కు అసలు రోడ్డు లేదు. కానీ ప్రభుత్వ అధికారులు వెంచర్‌కు అనుమతులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ఎఫ్.టి.ఎల్ బఫర్ జోన్‌లో ఎటువంటి నిర్మాణాలు చేపట్టొద్దని అటువంటి వెంచర్లకు అనుమతులు ఇవ్వొద్దని నిబంధనలు ఉన్నా.. అవేవీ పట్టించుకోకుండా అక్రమంగా వెంచర్లు వేస్తున్నారన్నారు. వెంచర్ల యజమానులు, అధికారులు కొమ్ముక్కై ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. చెరువు కట్టను ధ్వంసం చేయడంతో చెరువులో నీళ్లు లేకుండా పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆయకట్టు రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. పెద్ద ఎత్తున పట్టణ ప్రజలకు, ఆయకట్టు రైతులకు నష్టం జరుగుతుంటే అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారన్నారు. చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ ప్రదేశం దురాక్రమణ గురికాకుండా చూడాలని బంగారు మైసమ్మ గుడి ధ్వంసం చేసిన వెంచర్ యాజమాన్యంపై కఠిన చర్యలు చేపట్టాలని, వెంచర్‌కు అక్రమంగా అనుమతులు ఇచ్చి వత్తాసు పాడుతున్న అధికారులను సస్పెండ్ చేయాలని, ఉభ చెరువు కట్టను కాపాడాలని, అప్రోచ్ రోడ్డు లేనందున ఈ సంజీవని లేక్ సిటి వెంచర్ అనుమతులను రద్దు చేయాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తుందన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ప్రభుత్వం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సదాశివపేట ఏరియా కమిటీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సీపీఐ(ఎం) నాయకులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

- విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలి
- అన్ని విద్యాసంస్థల్లో పేరెంట్స్ కమిటీలు వేయాలి
- సీపీఐ(ఎం) నేత కే రాజయ్య



నవతెలంగాణ - ఐడిఎ బొల్లారం

ప్రైవేటు విద్యాసంస్థలు ఇష్టానుసారంగా ఫీజులు, డొనేషన్లు వసూలు చేస్తున్నారని, చిన్న చిన్న తరగతులకే లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని అటువంటి వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని బొల్లారంలో జరిగిన విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య డిమాండ్ చేశారు, లక్షల రూపాయలు తీసుకున్నప్పటికీ ఎటువంటి రశీదులు ఇవ్వడం లేదన్నారు. విద్యాసంస్థలలో పేరెంట్స్ కమిటీలు తప్పకుండా ఉండాలని సుప్రీంకోర్టు చెప్పిందని గుర్తు చేశారు, పేరెంట్స్ కమిటీ ల ఆధ్వర్యంలోనే ఫీజులు ఫైనల్ చేయాలని సుప్రీంకోర్టు చెప్పిందని అన్నారు, కానీ ఏ విద్యాసంస్థలో కూడా పేరెంట్స్ కమిటీ లేదని ఆయన విమర్శించారు, విద్య హక్కు చట్టం అమలు చేయడం లేదన్నారు. ఈ చట్ట ప్రకారము ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 25శాతం సీట్లు ఉచితంగా ఇవ్వాలని ఆయన గుర్తు చేశారు, అలాగే పత్రికా విలేకరుల పిల్లలకూ ఉచిత విద్యను అందించాలని జీవో ఉందని గుర్తు చేశారు, ప్రైవేటు విద్యాసంస్థలలో యూనిఫామ్, స్టేషనరీ బుక్స్, పాఠ్యపుస్తకాలు అమ్మకూడదని సర్క్యులర్ జారీ చేశారన్నారు, వీటన్నిటిని ప్రైవేటు యజమానులు ఇష్టానుసారం గా అమ్ముతున్నారని అన్నారు విద్యాసంస్థల పేరు పక్కన టెక్నో రకరకాల పేర్లు తోకలు ఉండకూడదని సర్క్యులర్ ఉందని అన్నారు, కాబట్టి ప్రైవేటు విద్యాసంస్థల ఆగడాల పైన సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.

రాంకీ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలి

పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారికి సిఐటియు ఫిర్యాదు...



నవతెలంగాణ - రామచంద్రాపురం:

వాయు కాలుష్యాన్ని వెదజల్లుతున్న రాంకీ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం రామచంద్రాపురం పట్టణంలోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ కి సిఐటియు ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు కే రాజయ్య మాట్లాడుతూ జిన్నారం మండలంలోని ఖాజిపల్లి లో గల రీ సస్టేబుల్ (రాంకీ) పరిశ్రమ వాయు కాలుష్యాన్ని విపరీతంగా వెదజల్లుతుందని అన్నారు. ఈ పరిశ్రమ వదులుతున్న వాయు కాలుష్యం వల్ల కాజీ పల్లి, గడ్డపోతారంలోని ప్రాంతమంతా విషవాయులతో నిండి కార్మికులు, ప్రజలు గాలి పీల్చుకోవడం కష్టతరం అవుతుందని అన్నారు. కాలుష్యాన్ని అరికట్టడానికి ఎటువంటి చర్యలు ఈ పరిశ్రమ యజమాన్యం తీసుకోవడం లేదని అన్నారు. ఈ ప్రాంతం లో గాలి తీసుకోవడం చాలా కష్టతరంగా మారిందని అన్నారు. కాలుష్యం ఘాటుగా ఉంటుందని విమర్శించారు. పరిశ్రమపై కఠిన చర్యలు తీసుకొని, వాయు కాలుష్యాన్ని అరికట్టాలని ఈ సందర్భంగా రాజయ్య డిమాండ్ చేశారు. లేకపోతే పరిశ్రమ వద్ద, పీసీబీ ఆఫీసు వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కాలుష్యం వెదజల్లుతున్న వివిధ పరిశ్రమలపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ ప్రాంతంపై పీసిబి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. కాలుష్య కారక పరిశ్రమలను ఎట్టి పరిస్థితిలో వదలకూడదని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు భాస్కర్ రెడ్డి, క్లస్టర్ కమిటీ సభ్యులు సత్తయ్య, సుధాకర్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల భారం తగ్గించాలి

డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్

నవతెలంగాణ -సదాశివపేట



సదాశివపేట ఎంఈఓ కార్యాలయం ముందు డివైఎఫ్ఐ యువజన సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ సదాశివపేట పట్టణంలో ఉన్న ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులను నియంత్రించాలని జీవో నెంబర్ 1, జీవో నెంబర్ 42, జీవో నెంబర్ 90 ప్రకారము ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు ఉల్లంఘిస్తూ ఇష్టానుసారంగా ఫీజులను పెంచుతూ ఫీజుల భారాన్ని తల్లిదండ్రుల పైన మోపడం సమంజసం కాదని అన్నారు. వెంటనే పై జీవోలను ప్రైవేటు పాఠశాలల్లో అమలు జరిగే విధంగా చూడాలని విద్యాధికారులను డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలలో బలవంతంగా పుస్తకాలు, డ్రెస్సులు కొనాలని తల్లిదండ్రులను బలవంతంగా వేధిస్తున్న పాఠశాలల యజమానులపైన చట్టపరంగా చర్యలు తీసుకొని ఆయా పాఠశాలల గుర్తింపు లను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట పట్టణ కార్యదర్శి శ్రీకాంత్ నాయకులు యూసుఫ్, ప్రశాంత్, రవి పాల్గొన్నారు.

ఏడు నెలల్లోనే అన్నదాతల బతుకులు ఆగం

సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



నవతెలంగాణ-సంగారెడ్డి : కాంగ్రెస్ వచ్చిన ఏడు నెలల్లోనే అన్నదాతల బతుకులు ఆగమయ్యాయని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. గురువారం తన క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ అన్నదాతలు సాగు పనుల్లో ఉన్నా ప్రభుత్వం నుంచి రైతులకు ఇంతవరకు సహాయం అందలేదని మండిపడ్డారు.కేసీఆర్ పాలనలో సాగుకు ముందే పంట పెట్టుబడి సహాయం అందించిందని అన్నారు. రైతులు అంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు అంత చిన్నచూపు అని అన్నారు. రోహిణి కార్తె పోయి...మృగశిర కార్తె వచ్చినా ఇప్పటి వరకు రైతులకు, రైతు భరోసా అందలేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే రైతు భరోసాను రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు.

మూతపడిన జహీరాబాద్ ఈఎస్ఐ డిస్పెన్సరీ

- రెండు నెలల నుంచి వైద్యసేవలు బంద్
- జహీరాబాద్ ఏరియా నుండి ప్రతినెలా
- లక్షల రూపాయలు జమ...
- వందలాది మంది కార్మికులు, కుటుంబాల ఆరోగ్యాన్ని పట్టించుకోని ప్రభుత్వం, అధికారులు...
- డిస్పెన్సరీని సందర్శించిన సిఐటియు బృందం..



నవతెలంగాణ -జహీరాబాద్

జహీరాబాద్‌లో రెండు నెలల నుంచి మూతపడిన డిస్పెన్సరీని తక్షణమే ఓపెన్ చేయాలని ప్రభుత్వాన్ని, అధికారులను సీపీఐయు డిమాండ్ చేసింది. గురువారం కలెక్టరేట్ లో సిఐటియు ఆధ్వర్యంలో డిఆర్ఒకు మెమొరండం ఇచ్చినట్లు సిఐటియు జిల్లా సహా కార్యదర్శి ఎస్ మహిపాల్ తెలిపారు. జహీరాబాద్ లోని ఈఎస్ఐ డిస్పెన్సరీ గత రెండు నెలలుపైగా బంద్ కావడంతో కార్మికులు, కార్మికుల కుటుంబాలు, అనారోగ్య పాలైన వారు పెద్ద ఎత్తున ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే ఓపెన్ చేయాలని అన్నారు. జహీరాబాద్ ప్రాంతం నుండి ప్రతినెల 20 నుంచి 23 లక్షల రూపాయలు ఈఎస్ఐకి చేరుతున్నాయని అన్నారు. అయినా ఐఎస్ డిస్పెన్సరీకి రెంటు చెల్లించకపోవడం విడ్డూరంగా ఉందని సిగ్గుచేటని అన్నారు. అనారోగ్యాల పాలైన కార్మికులు కార్మికుల కుటుంబాలు డిస్పెన్సరీ బందు కావడంతో ప్రైవేట్ హాస్పిటల్ వెళ్ళలేక అనారోగ్యాల పాలు అయ్యి ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరైన పద్ధతి కాదన్నారు. తక్షణమే అద్దె చెల్లించి డిస్పెన్సరీని ఓపెన్ చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే 50 పడకల ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మహేంద్రన్, మహేంద్ర, మహీంద్రా ట్రాక్టర్స్ ప్రధాన కార్యదర్శులు రాజిరెడ్డి, గణేష్, నాయకులు బాలరాజ్, నరేష్, బాబు, నందమ్మ శశికళ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
శుక్రవారం | 14 జూన్ 2024 | www.navatelangana.com

ఎల్లవ్వ మరణం చాలా బాధాకరం.

నవతెలంగాణ-తొగుట



వెంకట్రావుపేటకు గ్రామానికి చెందిన పాత్కుల ఎల్లవ్వ మరణం చాలా బాధాకరమని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి విచారం వ్యక్తం చేశారు. గురువారం తెల్లారుజామున ఎల్లవ్వ మరణించడంతో ఆమె మృత దహానికి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం అందించారు. ఆమె మరణం పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించారు. పరామర్శించిన వారిలో నాయకులు డబ్బికారి పెంటోజీ, బండారు స్వామి గౌడ్, పాత్కుల బాలేష్ ,కనకరాజు, రాంబాబు తదిరులు ఉన్నారు.

ఎడ్ల గురువారెడ్డికి నివాళులర్పించిన చైర్ పర్సన్

నవతెలంగాణ-సిద్దిపేట



ఎడ్ల గురువారెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని గురువారెడ్డి కాంస్య విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడా వెంకట్ రెడ్డి, సిద్దిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు, కౌన్సిలర్ తాడురి సాయిశ్వర్ గౌడ్, వంగ తిరుమల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ చిప్ప ప్రభాకర్, సీపీఐ నాయకులు మంద పవన్, సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎంపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్

నవతెలంగాణ-సిద్దిపేట



పప్రభుత్వ నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్న హెచ్ఎం పద్మపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మెచ్ఎంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డిఈఓ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందించినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సంజీవ్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలోని హనుమాన్ నగర్‌లో ఉన్న మండల పరిషత్ స్కూల్లో ప్రధానోపాధ్యాయురాలు పద్మ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పాఠశాలకు వచ్చిన నిధులను ఎలాంటి రసీదులు లేకుండా హెచ్ఎం ఖర్చు చేసినట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ద్వారా ఈ విషయం తెలిసిందని అన్నారు.

సీపీఐ నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన చాడ



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని సముద్రాల గ్రామానికి చెందిన సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వేల్పుల బాలమల్లు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా గురువారం ఆయన కుటుంబ సభ్యులను సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి మంద పవన్ పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బాలమల్లు కోహెడ మండలంలో పలు ప్రజా సమస్యలపై 30 ఏళ్లుగా సుదీర్ఘ పోరాటం చేశారన్నారు. ఆయన మరణం పార్టీకి తీరనిలోటని విచారం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి పార్టీ ఎల్లవేళల తోడు ఉంటుందని భరోసా కల్పించారు. ఆయనవెంట జిల్లా కార్యవర్గ సభ్యులు కనుకుట్ల శంకర్, కిష్టపురం లక్ష్మణ్, మండల కార్యదర్శి ముంజ గోపి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్దన్, డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి వేల్పుల శ్రీనివాస్, బండారు లక్ష్మణ్, తాళ్లపల్లి ఎల్లయ్య, పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

పరిస్థితి విషమించి మహిళ మృతి

నవతెలంగాణ-బెజ్జంకి



చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని దాచారం గ్రామ అనుబంధ గ్రామం రామసాగరంలో గురువారం చోటు చేసుకుంది. మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గణపురం నర్మద(28) కుటుంబ సభ్యులతో వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తుంది. కుటుంబ సభ్యుల మధ్య కలహాలు తలెత్తాయి. మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరులేని సమయంలో మంగళవారం నర్మద పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. గమనించిన గ్రామస్తులు కుటుంబ సభ్యులకు సమాచారమివ్వడంతో 108 అంబులెన్స్ యందు కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందింది. మృతురాలికి ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. మృతురాలి తల్లి కుసుంబ అంజవ్వ పిర్యాదు మేరుకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్ఐ క్రిష్టారెడ్డి తెలిపారు.

ధ్వంసమైన మురికి కాలువ పనులు పూర్తి



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో ఎస్సీ కాలనీ ప్రధాన కూడలి వద్ద అంతర్గత మురిగి కాలువ మట్టి పైపులు ఇటీవల ధ్వంసమై మురుగు నీరు రోడ్డు పై పారుతుంది. వారం రోజులగా ఇబ్బందులు పడుతున్న కాలని వాసులను చూచి తాజా మాజీ సర్పంచ్ ఎర్రబాగు ఆశోక్,ఉప సర్పంచ్ గుర్రాల స్వామి ,పంచాయతీ కార్యదర్శి సిద్దేశ్వర్ లు చొరవ తీసుకుని గురువారం అంతర్గత మురికి కాలువను మరమ్మత్తు వేయించారు.

బాధితునికి సెల్‌ఫోన్ అప్పగించిన ఎస్సై

నవ తెలంగాణ-మద్దూరు



సీ.ఈ.ఐ.ఆర్. పోర్టల్ ద్వారా గుర్తించి పోగొట్టుకున్న సెల్‌ఫోను గుర్తించి బాధితునికి మద్దూరు ఎస్సై షేక్ యూనిస్ అహ్మద్ అలీ సెల్ ఫోన్ అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన వీరేశం గత మూడు నెలల క్రితం జనవరిలో మద్దూరు నుంచి సిద్దిపేట వెళుతుండగా తన జేబు నుండి సెల్ ఫోన్ పడిపోయిందని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సి.ఈ.ఐ .ఆర్.పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్ గుర్తించి సెల్ ఫోన్ యజమానికి అప్పగించినట్లు ఆయన తెలిపారు. మండలంలో ప్రజలు ఎవరిదైనా మొబైల్ ఫోన్ పోయిన వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు

వ్యాధుల పట్ల అప్రమత్తం చేయాలి

నవ తెలంగాణ - న్యాల్‌కల్



వర్షాకాలంలో ప్రజలకు వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతూ ఐకెపి , అంగన్వాడి , ఆశ వర్కర్లు, పంచాయతీ సెక్రెటరీలతో ఎంపిడీఓ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సురేష్, ఐకెపి ఎపిఎం కుమార్ మాట్లాడుతూ వైద్య సిబ్బంది పంచాయతీ అధికారులు గ్రామాల్లో వర్షాల కాలంలో పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీరు కలుషితం కాకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలపై వివరించారు.

డిజిల్ దొంగలను అరెస్టు చేసిన గజ్వేల్ పోలీసులు

- జల్సాల కోసం దొంగతనం
- పెట్రోల్ బ్యాంకులు, ఆగివున్న లారీలలో డీజిల్ చోరీ
- గజ్వేల్ సీఐ బి.సైదా

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

పెట్రోల్ బంక్, ఆగి ఉన్న లారీలలో డీజిల్ దొంగతనం చేస్తున్న వ్యక్తులను అరెస్టు చేసినట్లు గజ్వేల్ సిఐ బి. సైదా తెలిపారు. గురువారం గజ్వేల్ మండలం కోమటిబండ గ్రామ శివారులో వాహనల తనిఖీలో ఈ వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ బి.సైదా మాట్లాడుతూ గత రెండు నెలలుగా పెట్రోల్ బంక్, ఆగి ఉన్న లారీలలో డీజిల్ దొంగతనం చేస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు జల్సాలకు పాల్పడిన వ్యక్తులు ఈ చోరీలకు పూనుకున్నారన్నారు. కేతావత్ శ్రీను గోర్మిల తండా, గట్ల ఘనాపూర్ ప్రస్తుత నివాసం వాణి నగర్ మియాపూర్ హైదరాబాద్ అదుపులోకి తీసుకున్నామన్నారు. మరో ఆరుగురు నిందితులు పరారీలో ఉన్నారన్నారు. పరారీలో ఉన్న నిందితులు అంగోతి తిరుపతి, ఆంగోత్ రాజ్ కుమార్, సభావతి రమేష్, దేవేందర్ సింగ్, మూడవత్ సురేందర్, మూడవత్ భాద్య త్వరలో పట్టుకుని అరెస్టు చేస్తామన్నారు. దొంగ డిజిల్ కొన్న వారు మహమ్మద్ షరీఫ్, జహీర్నివాసం తిమ్మారెడ్డి పల్లి వ్యక్తులపై కేసు నమోదు చేశామన్నారు.కోమటి బండ గ్రామం ఆర్టీసీ బస్సు షెల్టర్ దగ్గరలో వాహనాల తనిఖీ చేస్తుండగా అందాజ సమయం ఐదు గంటలకు అనుమానాస్పదంగా ఒక ఇన్నోవా క్రిష్ట వాహనము కనిపించిందన్నారు. వాహనాన్ని తనిఖీ చేయగా వాహనంలో రెండు డీజిల్ క్యాన్లు, ఒక పైపు కనిపించమన్నారు. పోలీసులను చూసి వారు పారిపోతుండగా, వెంబడించి పట్టుకున్నామన్నారు. వారిని విచారించగా జల్సాలు చేయడానికి డబ్బులు లేనందున డీజిల్ దొంగతనం చేసి జల్సాలు చేద్దామని నిర్ణయించుకున్నామని ఒప్పుకున్నారని పేర్కొన్నారు. డీజిల్ దొంగతనానికి గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు కేసులు, దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు, రాయపోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు, మెదక్ జిల్లా నర్సాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు మొత్తం ఐదు కేసులలో డీజిల్ దొంగతనానికి పాల్పడినట్లు ఒప్పుకున్నారన్నారు. అంతేకాకుండా హైదరాబాదులోని కుకట్ పల్లిలో లాంగ్ డ్రైవ్ కార్ షాప్స్‌లో కారు అద్దెకు తీసుకున్నారన్నారు. సుమారు రెండు నెలల నుంచి పెట్రోల్ బంక్, సమీపంలో నిలిపి ఉన్న లారీలు, ఇతర వాహనాల డీజిల్ ట్యాంకుల నుంచి డీజిల్ దొంగలిస్తున్నారని తెలిపారు. నిందితుల వద్ద నుంచి డీజిల్ దొంగతనం నేరాలకు ఉపయోగించిన ఇన్నోవా కృష్ణ వాహనాన్ని సీజ్ చేయడం జరిగిందన్నారు.నిందితులను ముగ్గురిని అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపించడం జరిగిందని సిఐలు తెలిపారు. డీజిల్ దొంగతనానికి



పాల్పడుతున్న నిందితులను చాకచక్యంగా పట్టుకున్నందుకు గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి ఇన్స్పెక్టర్ సైదా, ఇన్స్పెక్టర్ ముత్యం రాజు, ఎస్ఐ శంకర్, పోలీస్ సిబ్బంది రవి, వెంకటేష్, నరేష్, నరేందర్, సంతోష్‌లను అభినందించరన్నారు.

పిల్లలు బడికి పెద్దలు పనికి

నవతెలంగాణ-రాయపోల్



బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని పిల్లలు బడికి పెద్దలు పనికి వెళ్లాలని చదువుతోనే గుర్తింపు ఉన్నత స్థాయి లభిస్తాయని అంగన్వాడి టీచర్లు మహమ్మద్ సుల్తాన, మంజుల, సువర్ణ అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలో అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య అందించేందుకు గ్రామంలో క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించేందుకు అంగన్వాడీ బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. చిన్నారులకు పౌష్టికాహారంతో కూడిన భోజనం అందిస్తూ ఆటపాటలతో విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు. పిల్లల మానసిక, శారీరక అభివృద్ధికి తోడ్పాటునందించడం జరుగుతుందన్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపాలని అవగాహన కల్పించారు. బాడిబాటలో భాగంగా టీచర్లు రెండున్నర నుంచి ఐదేళ్లలోపు చిన్నారులను గుర్తించి వారిని కేంద్రాలకు పంపించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు గౌరవం లభిస్తాయని బాల్య దశ నుంచే పిల్లలకు విద్య, వినయం, క్రమశిక్షణ వంటివి నేర్పించాలని అప్పుడే పిల్లలు జీవితంలో గొప్ప స్థాయికి ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయాలు, తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఏసీపీ

నవతెలంగాణ-మద్దూరు



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను హుస్నాబాద్ ఏసీపీ వాసాల సతీష్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పెండింగ్ కేసులు ఏవి లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు వర్షాకాలంలో రైతులకు గేట్ల పంచాయతీలు ఎక్కువగా ఉంటాయని. సివిల్ మ్యాటర్‌లో ఎక్కువ జోక్యం చేసుకోవద్దని. సిబ్బందికి సూచించినట్లు ఆయన తెలిపారు. భూముల పంచాయతీలు ఏవైనా ఉంటే కోర్టులో చూసుకోవాలని లా అండ్ ఆర్డర్ పరంగా ఏవైనా సమస్యలు సృష్టిస్తే కేసులు తప్పవని హెచ్చరించారు అదేవిధంగా.దూల్మిట్ట మండల కేంద్రానికి చెందిన తుషాలపురం పవన్ అనే వ్యక్తి గత రెండు నెలల క్రితం జనవరిలో తమ వ్యవసాయ భూమి వద్దకు వెళ తుండగా తన జేబు నుండి సెల్ ఫోన్ పడిపోయిందని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు. చేయగా సి.ఈ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్ గుర్తించి తుషాలపురం పవన్‌కు సెల్ ఫోన్ అందజేసినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట చేర్యాల సీఐ శ్రీను,ఎస్ఐ షేక్ యూనిస్ అహ్మద్ అలీ తదితరులు ఉన్నారు.

యోగాసనాలు చేస్తే దీర్ఘకాలిక వ్యాధులు నయం

నవతెలంగాణ-సిద్దిపేట



యోగాసనాలు చేస్తే దీర్ఘకాలిక వ్యాధులు నయమవుతాయని యోగా శిక్షకులు తోట సతీష్ అన్నారు. వాసవి క్లబ్ వనిత, వ్యాస మహర్షి యోగా సొసైటీ వారి సంయుక్త ఆధ్వర్యంలో మోహిన్ పూర శ్రీనివాస ధ్యాన మందిరంలో గత పది రోజుల నుంచి ఉచిత యోగా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి యాంత్రిక జీవనానికి అలవాటు పడి, ఆరోగ్యం పట్ల, ఆహార నియమాల పట్ల శ్రద్ధ చూపక వ్యాధులకు గురవుతున్నారన్నారు. ప్రతిరోజు ఒక గంట సమయం కేటాయించి ధ్యానము, యోగాసనాలు చేస్తే దీర్ఘకాలిక వ్యాధులు, అనారోగ్య సమస్యలకు చక్కటి పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు మర్యాల వాణి, వీరేశం, శారద, ప్రసన్న, సంయుక్త, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

పాలమాకుల సహకార సంఘం అవకతవకలపై చర్యలేవీ

- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పేరాల తిరుపతిరావు

నవతెలంగాణ-సిద్దిపేట



నంగునూరు మండలం పాలమాకుల సహకార సంఘంలో 2014లో జరిగిన అవకతవకలపై ఇప్పటివరకు చర్యలు చేపట్టకపోవడం బాధాకరమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పేరాల తిరుపతిరావు అన్నారు. ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీజేపీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. 2014వ సంవత్సరంలో అప్పటి సహకార సంఘం చైర్మన్, కొంతమంది రైతుల పేరు మీద వారికి తెలియకుండా అప్పు తీసుకున్నట్లుగా పత్రాలు సృష్టించి, డబ్బులు కాజేశారనే ఆరోపణలు వచ్చాయన్నారు. ఈ ఆరోపణలపై ఆడిట్ అధికారులు ఇచ్చిన ఆడిట్ రిపోర్ట్‌లో అవకతవకలు జరిగిన మాట వాస్తవమేనని రిపోర్ట్ ఇచ్చారని తెలిపారు. అయితే ఇప్పటివరకు ఆ డబ్బులు రికవరీ ఎందుకు కాలేదని ప్రశ్నించారు. ఈ అవకతవకలలో వారు వాడుకున్న రైతు పేర్లపై ఇప్పటికి అప్పు అలాగే చూపెడుతుందని, దీనివల్ల వారికి ఏ బ్యాంకులో కూడా రుణం రావడం లేదని అన్నారు. అప్పటి పిఎసిఎస్ చైర్మన్ అవకతవకలకు పాల్పడితే సెక్రెటరీ పై ఆరోపణలు చేసి చేతులు దులిపేసుకున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి సమస్యను పరిష్కరించి రైతులకు ఎన్‌ఓసి వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. అవినీతికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రమేష్ గౌడ్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

- ప్రభుత్వ ఆసుపత్రులు మెరుగైన వసతులు కల్పించాలి

నవతెలంగాణ-తొగుట



నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వసతులు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నా రు. గురువారం హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ దామోదర్ రాజా నరసింహను మర్యాదపూర్వకంగా కలిశారు. దుబ్బాక నియో జకవర్గంలోని పలు ప్రభుత్వ ఆసుపత్రులు పిహెచ్చి, హెల్త్ సెంటర్లలో కావలసిన సిబ్బందిని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మంత్రి స్పందిస్తూ మెరుగైన వైద్యాన్ని అందించే విధంగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చెరుకు విజయ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్, దుబ్బాక మండల పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గడ్డం శ్రీనివాస్ గౌడ్, వెంకటాచారి, కుమ్మరి కిషన్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలి

- గ్రామ సభలో ఎంపీటీసీ కొలిపాక రాజు



నవతెలంగాణ-బెజ్జంకి : విద్యార్థుల్లేక ప్రభుత్వ పాఠశాలలు మూసివేసే ప్రమాదం పొంచి ఉందని విద్యార్థులను చేర్పించి పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామస్తులందరిపైన ఉందని ఎంపీటీసీ కొలిపాక రాజు సూచించారు. గురువారం మండల పరిధిలోని దాచారం గ్రామంలో పంచాయితీ కార్యదర్శి సురేశ్ అధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలో వీధి లైట్లు, పారిశుద్ధ్యం, వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల, గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ, రేషన్ బియ్యం సమస్యలను ఎంపీటీసీ గ్రామ సభలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామస్తులు హాజరయ్యారు.

మాజీ వార్డ్ సభ్యురాలి మృతికి నివాళులు

ఇటీవల పదవీ కాలం ముగిసిన మాజీ వార్డ్ సభ్యురాలు గణపురం నర్మద మృతి చెందడంపై గ్రామ సభలో ఎంపీటీసీ కొలిపాక రాజు, గ్రామస్తులు నివాళులర్పించారు.

జగన్నాథంను పరామర్శించిన ఎమ్మెల్యే మాణిక్యరావు



నవతెలంగాణ - జహీరాబాద్

కార్యకర్తల యోగక్షేమమే తమ ప్రథమ లక్ష్యమని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. గురువారం జహీరాబాద్ మండలం అనేగుంట గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గొల్ల జగన్నాథం కుటుంబాన్ని పరామర్శించారు. జగన్నాథం తనయుడు గొల్ల వెంకటేష్ ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకుని శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు జగన్నాథం ఇంటికి వెళ్లారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, గ్రామ బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ హన్మన్న, కిష్టన్న, కిష్టయ్య,గంట శ్రీనివాస్, బర్దిపూర్ మహేష్,స్వామిదాస్,అంజన్న ,తట్టు రాజు ,తట్టు మల్లేష్,గంట వెంకటి,కడిమించి లక్ష్మయ్య ,ప్రభాకర్, మంగలి రాములు నాయకులు మండల సోషల్ మీడియా కన్వీనర్ విజయ్ రాథోడ్,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాథోడ్,మండల బిసి సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు పదోన్నతి వచ్చిన హెచ్ఎంలు

నవ తెలంగాణ - న్యాల్‌కల్



మండలంలో చాల్కి చంద్రశేఖర్ , మిర్జాపూర్ (బి) రాజ్ కుమార్ , మెటల్ కుంట రాజిరెడ్డి , మామిడిగి చంద్రకళ , ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో గెజిటెడ్ హెచ్ఎంలు పదోన్నతి పై వచ్చినట్లు మండల ఎంఈఓ మారుతి రాథోడ్ తెలిపారు గురువారం నాలుగు ఉన్నత పాఠశాలలో పదోన్నతి పై వచ్చిన హెచ్ఎంలు బాధ్యతలు స్వీకరించారు.

15న హైదరాబాద్‌లో బీసీల మహాధర్నా

నవ తెలంగాణ - న్యాల్‌కల్

జూన్ 15 తేదీన ఇందిరా పార్క్ వద్ద తలపెట్టిన బీసీ మహాధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం విద్యార్థి విభాగం ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు జెటిగొండ మారుతి యాదవ్ పిలుపునిచ్చారు . గురువారం మల్గి గ్రామంలో వివిధ బీసీ కుల సంఘాలతో మహాధర్నా పై సమావేశం జరిపి కరపత్రాలు విడుదల చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని, బీసీ కుల గణన నిర్వహించాలని డిమాండ్ చేశారు గ్రామ మాజీ సర్పంచ్ జెట్టి గొండ మారుతి యాదవ్ , ఎంపిటిసి శివానంద శ్రీపతి , కుల సంఘాలు విటల్ , మాణిక్ , బాబురావు , రాజు , తదితరులు ఉన్నారు ...



అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



నవతెలంగాణ - కోహిర్

అధిక ధరలకు ఎరువులు, విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని కోహిర్ మండల వ్యవసాయ అధికారి నవీన్‌కుమార్ హెచ్చరించారు. గురువారం మండలంలోని అన్ని ఎరువల, విత్తన దుకాణాలను వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ విత్తనాలు, ఎరువులను అధిక ధరలకు విక్రయించినట్టు ఇప్పటివరకు ఎలాంటి పిర్యాదు అందలేదని తెలిపారు. దుకాణదారులు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరకి మించి అమ్మితే వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే ప్రతి దుకాణంలో ధరల పట్టిక, ఎరువులు, విత్తనాల నిల్వల పట్టిక ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి రోజు జరిగిన అమ్మకాలు, కొనుగోలు వివరాలు నమోదు చేయాలన్నారు. డీలర్లు ఎవరైనా విత్తనాలు కొంటేనే ఎరువులు ఇస్తాం అని రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలా ఎవరైనా ఇబ్బంది పెడితే తమ దృష్టికి తీసుకురావాలని రైతులను కోరారు. మండలంలో ఎలాంటి విత్తనాలు, ఎరువుల కొరత లేదని తెలిపారు. మండలానికి ఇప్పటి వరకు మొత్తం పత్తి విత్తనాలు 23,619 పాకెట్స్ రాగా 15,473 అమ్మడం జరిగింది. ఇంకా 8167 పాకెట్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే మొక్కజొన్న విత్తనాలు 95 క్వింటాలు రాగా ఇప్పటివరకు 20.50 క్వింటాలు అమ్మగా ఇంకా 74.50 క్వింటాలు అందుబాటులో ఉన్నాయి. అలాగే 15 క్వింటాళ్ల సోయాబీన్, 8 క్వింటాళ్ల కంది, 3 క్వింటాళ్ల పెసర విత్తనాలు అని దుకాణాల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు శ్రీనివాస్, సంధ్య, సవిత, వేదవతి, మౌనిక పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్

శుక్రవారం | 14 జూన్ 2024 | www.navatelangana.com

పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

- నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి



నవతెలంగాణ-కొల్చారం

పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగపడుతుందని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రంగంపేట గ్రామానికి చెందిన ఊరడి లక్ష్మి గత కొన్ని రోజులుగా కిడ్నీ స్టోన్స్‌తో బాధపడుతు ఉండేది. అయితే వైద్య ఖర్చుల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సీఎంఆర్ఎఫ్ నిధులతో రూ.80 వేలు ఎల్‌వోసి మంజూరు చేయించి ఆ గ్రామ నాయుడు ఊరడీ విజయ ప్రకాష్ ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు ఆవుల రాజిరెడ్డి అందజేశారు. నియోజకవర్గంలో ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తినా తాము అందుబాటులో ఉంటూ పరిష్కార దిశగా ముందుకు పోతానని తెలిపారు.

తాగునీళ్లు లేక తల్లడిల్లుతున్న సూరంపల్లి

నవతెలంగాణ-టేక్మాల్



తాగునీళ్లు లేక సూరంపల్లి గ్రామంలో ప్రజలు తల్లడిల్లుతున్నారు. గత వారం రోజులు నుంచి మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో, సింగిల్ ఫేస్ మోటార్ల వద్ద నీరు పట్టుకోవడానికి ప్రజలు బారులు తీరుతున్నారు. ఈ విషయంపై గ్రామస్తులు స్థానిక అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందన లేకపోయిందని వాపోతున్నారు. గ్రామంలో ప్రత్యామ్నాయంగా గతంలో నాలుగు ప్రదేశాల్లో సింగల్ ఫేస్ మోటార్ల ద్వారా కులాయిలని ఏర్పాటు చేశారు. ఆ నీటిని ప్రస్తుతం వినియోగిస్తున్నారు. మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో కుళాయిల వద్ద ప్రజలు బారులు తీరుతున్నారు. కొన్ని సందర్భాల్లో ప్రజలు ఎక్కువ కావడం వల్ల తాగునీరు అందగా ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి మిషన్ భగీత నీరు అందించాలని కోరుతున్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో పాఠ్యపుస్తకాల పంపిణీ



నవతెలంగాణ- టేక్మాల్

బుధవారం రోజున పాఠశాలలు పునః ప్రారంభం అయినందున మండల పరిధిలోని బొడ్మట్ పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.సుజాత, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కొటంగారి యాదమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సుజాత మాట్లాడుతూ. అమ్మలాంటి ప్రభుత్వ బడి, అమ్మ నాన్నలు పొలం పనులకు వెళితే అక్కున చేర్చుకుని విద్యాబుద్ధులు నేర్పే బడి, సమాజంలో ఎలా బ్రతకాలో నేర్పే బడి, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, కూర్చోడానికి బెంచీలు, ఇలా విద్యార్థులకు కావలసిన సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయి. అన్నింటికీ మించి అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారు. కాబట్టి తల్లితండ్రులు మీ పిల్లల్ని ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాణి, అశోక్, స్వప్న, లత, విద్యార్థులు పాల్గొన్నారు.

బడీడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలి

- విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి డీఈఓ రాధా కిషన్

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

బడి ఈడు పిల్లలందరిని తప్పని సరిగా తల్లిదండ్రులు బడిలో చేర్పించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వీరోజిపల్లి తాండ. పెద్ద శంకరంపేటలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డితో కలిసి విద్యార్థులకు నోటు పుస్తకాలు యూనిఫామ్‌లను అందజేశారు. అనంతరం పెద్ద శంకరంపేటలోని పాఠశాలలో విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి జిల్లా విద్యాధికారి రాధా కిషన్‌లు మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఇంటింటికి తిరిగి బడీడు పిల్లలందరినీ బడిలో చేర్పించే విధంగా సర్వే చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కోసం ప్రభుత్వం అన్ని మౌలిక వసతి సౌకర్యాలు ఏర్పాటు చేస్తుందని ఆయన వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమమైన టీచింగ్ స్టాఫ్‌తో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మంచిర్యాంకులు సాధించి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి. నవతెలంగాణ పెద్దశంకరంపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కోసం అన్ని మౌలిక సదుపాయాల ఏర్పాటు కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. గురువారం బడిబాట కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్య రంగానికి మొదటి ప్రాధాన్యత కల్పిస్తుంది అన్నారు. గత ప్రభుత్వ హయాంలో దాదాపు రాష్ట్రవ్యాప్తంగా 6000 పాఠశాలలు మూతపడ్డాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీట వేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కోసం మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తుందన్నారు. నారాయణఖేడ్ ప్రాంతం నుంచి ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రథమ ద్వితీయ తృతీయ చతుర్ధ ర్యాంకులు సాధించారని ఆయన వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రారంభించడం జరిగిందన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో సైతం అంగన్వాడీ టీచర్లు చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాధా కిషన్. తహశీల్దార్ గ్రేసీ బాయ్ ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా, ఎంఈఓ బుచ్చా నాయక్, ఎంపీపీ జంగం శ్రీనివాస్, నోడల్ అధికారి వెంకటేశం, రాజేశ్వరరావు, విట్టల్, ఎంపీటీసీలు మీనా, సుభాష్ గౌడ్, రాజు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయిని మధు సురేందర్ రెడ్డి, నారా గౌడ్, అలుగుల సత్యనారాయణ, ఆర్ఎన్ సంతోష్ కుమార్, దాచా సంగమేశ్వర్, కుంట్ల రాములు, అంజిరెడ్డి, ఆయా గ్రామాల నాయకులు, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు





మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించిన ఎంపీపీ



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధిలో యశ్వంతరావు పేట గ్రామంలోని పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని గురువారం ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, ఇన్చార్జి ఎంపీడీవో విగ్నేశ్వర్ , ఎంఈఓ యాదగిరిలతో కలిసి పరిశీలించారు. యశ్వంతరావుపేటలో వంటశాలను, జలాల్పూర్ గ్రామంలోని అంగన్వాడి సెంటర్‌ను, మానేపల్లి గ్రామంలో డిజిటల్ క్లాసులను, ప్రారంభోత్సవం, అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పరిశీలను వారు పరిశీలించారు. మానేపల్లి గ్రామంలో డిజిటల్ క్లాసులను ప్రారంభించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. ఆయా పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకుడు నరేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, ఎంపీటీసీ భాస్కర్ గౌడ్, పోతిరెడ్డి, అందువలపల్లి శ్రీనివాస్, విద్యా కమిటీ మాజీ చైర్మన్లు ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎంపీపీ ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల సన్నాహక సమావేశం

నవతెలంగాణ-నార్సింగి



మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో గురువారం ఎంపీపీ చిందం సబిత రవీందర్ అధ్యక్షతన మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవికుమార్ సమక్షంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ సన్నాహక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ నులి పురుగులు నివారణ కొరకు 1-19 సంవత్సరాల పిల్లకు అల్బెండాజోల్ టాబ్లెట్లు ఏడాదికి రెండు సార్లు ఇస్తారని, 1-2 సం. పిల్లలకు సగం, 2-19 సం పిల్లలకు ఒక టాబ్లెట్ ఇస్తారని తెలిపారు. పిల్లలలో నులి పురుగులు నివారణతో రక్త హీనత, ఇతరత్రా ఇన్ఫెక్షన్లను నివారించడానికి, వ్యాధి నిరోధక శక్తి పెంపుకు ఇది దోహద పడుతుందని వివరించారు. ఈ నెల 20 తారీకున జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా పాఠశాలలో చదివే పిల్లలకు అల్బెండాజోల్ బిళ్ళలను ఇస్తామని, ఆ రోజున పాఠశాలకు రాని/తీసుకొని వారికి తిరిగి 27న ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగి తహశీల్దార్ షేక్ కరీం, నార్సింగి గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీ ఓ నరేష్, ఎంపీటీసీ సత్యనారాయణ, ప్రభుత్వ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సూపర్వైజర్‌లు తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి

- మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలి
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఏ. మల్లేశం పిలుపు



నవతెలంగాణ-వెల్దుర్తి

గ్రామపంచాయతీ కార్మికుల కనీస వేతనం రూ.26 వేలు, అమలు మల్టీపర్పస్ విధానం రద్దు, తదితర డిమాండ్ల సాధన కోసం దశల వారి పోరాటానికి సిద్ధం కావాలని, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో జరిగిన మండల జీపీ కార్మికుల జనరల్ బాడీ సమావేశానికి మల్లేశం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మండల వ్యాప్తంగా ఉన్న అన్ని జిపి జిపిలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికుల చేత అనేక రకాల పనులు చేయిస్తూ స్వయానా రాష్ట్ర ప్రభుత్వమే వెట్టిచాకిరి చేయిస్తుందన్నారు. జిల్లాలో అనేక మండలాల్లో మూడు నుంచి ఆరు నెలల వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని విమర్శించారు. సంవత్సరాల తరబడి పని చేస్తున్న ఈఎస్ఐ, పిఎఫ్, పెర్మనెంట్, లాంటి సౌకర్యాలు ఏవి లేవని దుయ్యబట్టారు. పాలకులు ఎవరు మారిన కార్మికుల బతుకుల్లో మార్పు లేదని విమర్శించారు. ఈ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా జరిగే పోరాటంలో భాగంగా ఎమ్మెల్యే కార్యాలయాల ముట్టడి, ఎంపిడిఓ, ఎంపీటీసీ, పంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రాలు సమర్పించడం 36 గంటల కలెక్టర్ కార్యాలయం ముట్టడి చలో కమిషనరేట్ లాంటి పిలుపులో వెల్దుర్తి మండలంలో పనిచేస్తున్న కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అయినప్పటికీ ప్రభుత్వం పరిష్కరించనట్లయితే సమ్మెకైనా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు చింతల గౌరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నరేందర్, గ్రామపంచాయతీ యూనియన్ మండల నాయకులు మైసయ్య, పెంటయ్య, యాదయ్య, రవి, కుమార్, ప్రభాకర్, శేకులు, తదితరులు పాల్గొన్నారు.

అధిక ఫీజులు వసూలు చేయొద్దు

- మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్



నవతెలంగాణ-నర్సాపూర్

ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులను నుంచి అధిక ఫీజులు వసూలు చేయొద్దని మున్సిపాల్ చైర్మన్ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలకు సూచించారు. గురువారం నర్సాపూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటాలని పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఫిట్నెస్ కలిగిన బస్సులను అనుభవజ్ఞులైన డ్రైవర్ల చేత నడిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు లతా రమేష్ యాదవ్, రామ్ చందర్, లలిత బిక్షపతి, ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థి విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్ఞానమల అన్నారు. ప్రైవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు అని జిల్లా పరిషత్ పాఠశాల హెడ్మాస్టర్ జ్ఞానమాల అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో విశాలమైన గదులతో, గదికి నాలుగు ఫ్యాన్లతో పాటు విద్యార్థులకు విద్యకు సంబంధించి అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులకు పౌష్టికమైన ఆహారాన్ని అందిస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. డిజిటల్ క్లాసెస్‌తో పాటు ఇంగ్లీషు మీడియం బోధించడం జరుగుతుందన్నారు. ఇక్కడ చదివిన విద్యార్థులు ఉన్నత చదువులు చదివి విదేశాలలో స్థిరపడుతున్నారని అన్నారు. పదవ తరగతి పరీక్షా ఫలితాలలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు 100కు 100% ఉత్తీర్ణ సాధించారని. ప్రభుత్వ పాఠశాలలోనే మంచి విద్యతోపాటు ఉచిత పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులను అందజేస్తున్నామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలన్నారు. విద్యార్థులకు ఆటలు ఆడించడానికి పిఈటి ఉన్నదన్నారు. ఆటల పోటీలకు జిల్లా స్థాయిలో కూడా విద్యార్థులు పాల్గొంటున్నారన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజులు కట్టలేకపోతున్నారని అందుకే ప్రభుత్వము ఆలోచించి బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మహేందర్, రవీందర్, రాజిరెడ్డి, అలీ, తదితరులు పాల్గొన్నారు

ఎన్ఎంఎంఎస్‌కు నస్కల్ పాఠశాల నుంచి విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-నిజాంపేట్



మండల పరిధిలోని నస్కల్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్న ఈ విద్య సంవత్సరానికిగాను నగరం తండా గ్రామానికి చెందిన గుగులోత్ సుహాసిని విట్టల్ నేషనల్ మీన్స్ కం మేరిట్ స్కాలర్షిప్స్ ఎంపికయ్యారు. జిల్లాలో మూడవ వ్యక్తిగా సెలెక్ట్ అయినందుకు జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు దళిత బహుజన జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్‌లు అభినందనలు తెలిపారు.

జిలుగ జనుము విత్తనాలపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-నార్సింగి



నార్సింగి క్లస్టర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారిని విజృంభణ బుధవారం క్షేత్ర స్థాయి సందర్శన లో భాగంగా పొలాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. విజృంభణ ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలానికి మొత్తం మీద 169.8 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు 543 రైతులకు, 60 క్వింటాళ్ల జనుము 113 రైతులకు ప్రభుత్వం ద్వారా 60 శాతం రాయితీ పై ఇవ్వడం జరిగిందని, రైతులు వాటిని తమ పొలాలలో వేయడం జరిగిందని తెలిపారు. 25-30 రోజులకు జిలుగు, జనుము మొక్కలు ఏపుగా పెరిగి పూత దశకు చేరుకుంటుందని, ఆ సమయంలో మొక్కలకు మొదళ్ల వద్ద కత్తిరించాలని, లేదా రోటోవేటర్ సహాయంతో కలియదున్నాలన్నారు. దున్నిన అనంతరం 100 కిలోల సింగిల్ సూపర్ ఫాస్పేట్ దుక్కిలో వేయాలని, దాని వల్ల మొక్కల అవశేషాలు బాగా కుళ్లి పచ్చి రొట్ట ఎరువులు తయారు అవుతాయని వివరించారు. మొక్కలు కుళ్లే దశలో నీటిని సక్రమంగా అందివ్వాలని, పొలాలలో జీలుగను కలియ దున్నిన తరువాత అవి నేలకు, ఆపై వేసే పంటలకు విశేషమైన లాభాలు అందిస్తాయని పేర్కొన్నారు. జీలుగ, జునుము వల్ల కలిగే లాభాల గురించి వివరిస్తూ ప్రధాన పంట కొరకు నేలను ముందస్తుగా తయారు చేస్తుందని, జీలుగ సాగు వల్ల మూడు టన్నుల పచ్చిరొట్టె లభిస్తుందని అన్నారు. అలాగే మొక్కలకు రెండు శాతం నత్రజని, సూపర్ ఫాస్పేట్ అదనంగా అందిస్తూ, జింక్, మాంగనీస్, ఇనుము, కాల్షియం లాంటి సూక్ష్మ ధాతువులను పంటకు చేకూరుతాయని చెప్పారు. విజృంభణ ఇంకా వివరిస్తూ నేలలో కరగని మూలకాలను పంటకు అనుకూలంగా మార్చి, నీటి నిలువ సామర్థ్యం పెంచుతాయని, నేల సహజ మిత్రులైన వాన పాముల ఉత్పత్తికి దోహదం చేస్తాయని తెలిపారు. లేగ్యూ జాతికి చెందిన మొక్క కావడంతో వేర్లతో నత్రజని స్థిరీకరణ అధికంగా ఉంటుందని, తుంగ, గురక లాంటి కలుపు మొక్కలను అడ్డుకుంటుంది అని వివరించారు.

యువకుడు అదృశ్యం

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి పట్టణం రామచంద్రారెడ్డి కాలనికి చెందిన 23 సం.ల యువకుడు అదృశ్యం అయిన సంఘటన చోటు చేసుకుంది. సంగారెడ్డి పట్టణ సిఐ భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 12న ఉదయం 11.30 గం.ల సమయంలో సంగారెడ్డి పట్టణం రామచంద్రారెడ్డి కాలనీకి చెందిన యం.డి ముర్తాజ ఖాన్ (23) ఇంట్లో ఎవ్వరికి చెప్పకుండా ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. యువకుని బాబాయి వహీద్ ఖాన్ వివిధ చోట్ల వెతికి, వాళ్ళ బంధువులకు ఫోన్ చేసి కనుక్కోగా, ఎక్కడ దొరకక పోవడంతో వహీద్ ఖాన్ సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి ఆచూకీ తెలిసినవారు సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ (నంబర్ : 08455-276333), పట్టణ ఇన్స్పెక్టర్ (ఫోన్ నెంబర్: 8712656718) లకు సమాచారం ఇవ్వాలని సీఐ భాస్కర్ తెలిపారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి

- ఎరువులు విత్తనాలు అధిక ధరలకు విక్రయించరాదు
- జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు టేక్మాల్లో ఫర్టిలైజర్ తనిఖీ



నవతెలంగాణ-టేక్మాల్

ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున గ్రామాల్లోని రైతులు యాజమాన్య పద్ధతులను పాటిస్తేనే అధిక దిగుబడి పొందుతారని జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు తెలిపారు. గురువారం టేక్మాల్ మండలంలోని పలు ఫర్టిలైజర్‌లను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఫర్టిలైజర్లలో విత్తనాలుగాని ఎరువులుగాని రైతులకు అధిక ధరలకు విక్రయించరాదన్నారు. విత్తన కొనుగోలు చేసే రైతులు రసీదును కచ్చితంగా తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎరువుల కొరత గాని, విత్తన కొరత గాని లేదని ఆయన తెలిపారు. అత్యధికంగా రసాయన ఎరువులు వాడకుండా సహజ ఎరువులు వాడితే రైతులకు దిగుబడి రెట్టింపు అవుతుందన్నారు. రైతులు పంటల సాగు విషయంలో వ్యవసాయాధికారుల సలహా సూచనల మేరకు సాగు చేయాలన్నారు. ఇందులో మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్ తదితరులు ఉన్నారు.

మెదక్ అభివృద్ధికి కృషి

- కష్టపడితే ఫలితం ఖాయం
- బీజేపీలో నిజాయితీగా పని చేయాలి
- మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి మెదక్ పార్లమెంట్ సభ్యుడిగా తనవంతు కృషి కృషి చేస్తానని, బీజేపీ పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్తకు నిజాయితీగా పదవులు వస్తాయని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు, గురువారం మండల పరిధిలోని ముత్తాయి కోట శ్రీ సిద్ధి రామేశ్వర స్వామి, ఖుచన్ పల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి, పంచముఖి హనుమాన్ దేవాలయాల్లో బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. మెదక్ ఎంపీగా గెలిస్తే మొక్కులు చెల్లిస్తానని, బీజేపీ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి ఆయా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీలో సభ్యత్వం లేకపోయిన నన్ను చూసి ఓటేసిన ప్రజలకు బీజేపీ పార్టీ కోసం నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానమంత్రి కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో కార్యకర్తలు ఆధ్వర్యంలో ప్రధాన పార్టీలు కోట్ల రూపాయలు ప్రజలకు చేర వేస్తుంటే ఓడిపోతామన్న భయంతో భూత్ అధ్యక్షుల నుంచి కార్యకర్తల వరకు భయపడే పరిస్థితిలో మనోధైర్యం చెప్పి తన విజయానికి కార్యకర్తలు కృషి చేశారన్నారు. బీజేపీ తెలంగాణలో ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ ద్వారా ఎమ్మార్పీఎస్ నాయకులు బీజేపీ అభ్యర్థుల గెలుపు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి ఉమా, జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, నిజాంపేట్ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్, బిజెపి సీనియర్ నాయకుడు శ్రీపాల్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాసాయిపేట్ యాదగిరి లింగంపల్లి శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, బిజెపి పార్టీ బూత్ అధ్యక్షులు, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని యువకుని మృతి

నవతెలంగాణ-జోగిపేట



జోగిపేట పట్టణంలో మంతిస్థిమితం లేని ఓ యువకుడు ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన గురువారం ఉదయం వెలుగులోకి వచ్చింది. ఎస్సై అరుణ్ కుమార్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. జోగిపేట పట్టణంలోని శివాజీ నగర్‌లో నివాసముండే ఉలువల మల్లేశం (30) అనే యువకుడు ఉరి వేసుకుని మృతి చెందాడు. కొంతకాలంగా మతిస్థిమితం సరిగా ఉండడం లేదని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులు కొంతకాలంగా నర్సాపూర్ ప్రాంతంలో జీవనోపాధి పొందుతున్నారు. గత రెండు రోజుల క్రితం మృతుడు జోగిపేటలోని అతని స్వగృహానికి ఒక్కడే వచ్చాడు. ఇంట్లో ఎవరు లేకపోవడంతో ఉరి వేసుకొని మృతి చెందాడు. చుట్టుపక్కల వారు ఇంట్లో నుంచి వాసన రావడంతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడి తల్లి బాలమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టు మార్టం నిమిత్తం పంపించారు. కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మన ఊరు మన బడి పథకం ఎటుపాయే?

- అమ్మ ఆదర్శ పాఠశాల పథకం రాకపాయే



నవతెలంగాణ-నిజాంపేట

గత బీఆర్ఎస్ ప్రభుత్వం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల గదులు శిథిలావస్థలో ఉన్నవని అదనపు గదులు నిర్మించాలనీ రెండు షెడ్లను తొలగించడం జరిగింది. మన ఊరు మన బడి పథకంలో భాగంగా అదనపు గదుల నిర్మాణం కోసం అప్పటి రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.86 లక్షలను మంజూరు చేయడం జరిగింది. కాంట్రాక్టర్ అదనపు గదులను నిర్మిస్తానని షెడ్లను తొలగించి గదుల నిర్మాణం కోసం భూమి పూజ చేయడం కూడా జరిగింది. దాదాపు 6 నెలల నుంచి కాంట్రాక్టర్ స్కూలు వంక కన్నెత్తి కూడా చూడడం లేదు. పనులు మొదలు పెట్టింది లేదు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వము పాఠశాలల మరమ్మత్తుల కోసం అమ్మ ఆదర్శ పాఠశాలలుగా ఎంపిక చేసి నిధులను మంజూరు చేసింది. పనులు కూడా చకచకా జరుగుతున్నాయి. నిజాంపేట ప్రాథమిక పాఠశాల ఇటు మన ఊరు మనబడికి నోచుకోలేదు. అటు అమ్మ ఆదర్శ పాఠశాలకు నోచుకోలేదు. ఈ విద్యా సంవత్సరము విద్యార్థులు చదువుకోవడానికి గదులు లేక చెట్ల కిందనే పాటలు నేర్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పాఠశాల పనులను ప్రారంభించేలా కాంట్రాక్టర్‌పై తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

చిల్లర మాటలు మానుకో కౌశిక్ రెడ్డి

- అక్కన్నపేట మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి



నవతెలంగాణ-అక్కన్నపేట

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చిల్లర మాటలు మాట్లాడడం మానుకోవాలని అక్కన్నపేట మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. బిడ్డను, భార్యను ముందు పెట్టి చనిపోతాను అనే బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసి గెలిచిన కౌశిక్ మంత్రి పొన్నం ప్రభాకర్ గురించి మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. రాజకీయంగా ఎదగడం కోసం మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం పద్ధతి కాదని, కౌశిక్ చేసిన వ్యాఖ్యలకు ఆధారాలు చూపించాలని తెలిపారు. ఏదో హైలెట్ అవుదామని నిందలు వేసి సైలెంట్ గా ఉంటే సరిపోదని, మాట్లాడిన మాటలకు ఆధారాలు చూపించకుంటే కాంగ్రెస్ శ్రేణులు ఊరుకోరని హెచ్చరించారు. హుజురాబాదులోనే కాకుండా రాష్ట్రంలో ఎక్కడ తిరిగినా బట్టలు ఊడదీసి కొడతామని అన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

- మర్కుక్ విద్యుత్ ఏఈ సుధీర్



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన 33/11 కెవి మర్కుక్ సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 8 గంటల నుండి 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మర్కుక్ విద్యుత్ ఏఈ సుధీర్ తెలిపారు.గురువారం ఆయన మాట్లాడుతూ మర్కుక్ ,బావానందపూర్, యూసప్‌ఖాన్‌పల్లి ,గంగాపూర్ గ్రామాలలో నిలిపివేయటం జరుగుతుందన్నారు. కావున రైతులు, ప్రజలందరూ గమనించి, సహకరించాలని ఆయన కోరారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన తాడెం రాజయ్య (60)ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. గురువారం ఎంపీపీ తాండ పాండు గౌడ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి , ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శించిన వారిలో పాములపర్తి కరుణాకర్, తాడేం గణేష్ ,కిషోర్,బాబు,సాయి కుమార్ , తదితరులున్నారు.

పెంచిన రూ.300 ఏమైయ్యాయి?

- హామీగానే మిగిలిన ఉపాధి హామీ కూలీల కూలి పెంపు
- బిడిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు



నవతెలంగాణ-గజ్వేల్

ఉపాధి హామీ కూలీలకు పెంచిన 300 రూపాయలు హామీగా మిగిలిపోయిందని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు అన్నారు. గురువారం ఆయన గజ్వేల్ మండల్ బేజుగామలో కూలీలతో మాట్లాడారు. 456 జాబ్ కార్డులకు చెందిన కూలీలు ఉపాధి హామీపై చేసిన వేతనాలు రాక ఆవేదనతో ఉన్నారని అన్నారు. ప్రస్తుతం 200 పై చిలుకు పనిచేస్తున్న కూలీల కు నెలలు గడుస్తున్నా డబ్బులు అందలేదన్నారు. బేజుగామ లావణ్య పరుస బాలవ్వ.మల్లేష్ వంక మల్లవ్వ.చేకూరి లక్ష్మమ్మ.చెక్కురి నాగరాజు ఇంకా అనేకమంది సంవత్సరం క్రితం చేసిన పనికి కూడా పైసలు రాలేదని కూలీలు ఆవేదన చెందారు.

ఆసరా పెన్షన్లు 4వేలు ఇవ్వాలి

నవతెలంగాణ-సిద్దిపేట

రెండువేల రూపాయలు ఉన్న పింఛన్‌ను నాలుగువేలకు పెంచి ఇస్తామని ఆశపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు, వాటి అమలుపై ఎలాంటి శ్రద్ధ పెట్టినట్టు కనిపించడం లేదని, వెంటనే ఆసరా పెన్షన్లు 4వేలు పెంచి ఇవ్వాలని సిద్దిపేట బీఆర్ఎస్ బిసి సెల్ కోఆర్డినేటర్ ముదిగొండ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ వందరోజుల్లోనే హామీని అమలు చేస్తామని చెప్పి, ఆరు నెలలు గడుస్తున్నా ఊసెత్తడం లేదని అన్నారు.

పెండోట సాహిత్య పురస్కారాలకు కవుల ఎంపిక

నవతెలంగాణ-సిద్దిపేట

2023లో ప్రచురించిన పుస్తకాలలో కొన్నింటిని పెండోట సాహిత్య పురస్కారాలకు ఎంపిక చేసినట్లు శ్రీవాణి సాహిత్య పరిషత్ వ్యవస్థాపకులు పెండోట వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ 2024 పెండోట సాహిత్య పురస్కారాలు, పెండోట బాల సాహిత్య పురస్కారాలకు ఎంపికైన వారిలో కథకు నల్లబాటి రాఘవేంద్రరావు, స్వర్ణ శిఖరాలు, కవితకు పెనుగొండ బసవేశ్వర్, ప్రశ్నను మింగిన కాలం, పద్యంకు మాకిడి సూర్య భాస్కర్, రాధిక కృష్ణం, శతకంకు అమ్మన చంద్రారెడ్డి, వీరాంజనేయ శతకం, బాల కథలు కె.వి లక్ష్మణరావు, టక్కరి ముసలి , కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, బంతిపూలు, బాల నవలకు డా.హారిక చెరుకుపల్లి, వీటో, సంపాదకులు సయ్యద్ షఫీ, ఖమ్మం జిల్లా కథల పల్లకి, డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్, బాలగేయ సారస్వతము, బాలల నాటిక డాక్టర్ కాసర్ల నరేష్ రావు, జై విజ్ఞాన్, వురిమళ్ళ (బోగోజు) సునంద, పంచదార చిలకలు, బాల కవయిత్రి బండోజు శ్రావ్య, శ్రావ్య శతకము, బాల రచయిత్రి డేగల వైష్ణవి, చిన్నారి కథలు ఎంపికైనట్లు తెలిపారు. పురస్కారాల కోసం 80 పుస్తకాల వరకు పోటీకి వచ్చినట్లు తెలిపారు. ఎంపికైన వారికి త్వరలోనే పురస్కారాలు అందిస్తామని తెలిపారు.

పాడి రైతులను విస్మరించిన ప్రభుత్వం

- అన్నదాతలు ఆవేదన



నవతెలంగాణ-మిరుదొడ్డి

రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతులను పూర్తిగా విస్మరించిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో పాల బిల్లులు చెల్లించక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని పాడి రైతులు వాపోతున్నారు, మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో పాడి రైతులు విజయ పాల డైరీ వద్ద ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, గతంలో 15 రోజులకు ఒకసారి పాడి రైతులకు పాల డబ్బులు వచ్చేవని తెలిపారు. ఇప్పుడు రెండు నెలలు గడిచినా బిల్లులు రాకపోవడంతో పశుపోషణ చేయలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని రైతులు ఆరోపిస్తున్నారు. బిల్లుల జాప్యం పై అధికారులను ప్రశ్నించినా పొంతన లేని సమాధానం చెబుతున్నారని వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పెండింగ్‌లో ఉన్న పాడి రైతుల బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ -జిన్నారం



మండల కేంద్రమైన జిన్నారంలో గల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మంగళవారం నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రజాప్రతి నిధులు నాయకులు చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిన్నారం ఎంపీటీసీ కోరబోయిన లావణ్య నరేష్, జిన్నారం మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నరేందర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాల లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు ఈ కార్యక్రమంలో జిన్నారం ఎంపీటీసీ కోరబోయిన లావణ్య నరేష్, జిన్నారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యనగండ్ల నరేందర్ కాంగ్రెస్ పార్టీ జిన్నారం గ్రామ అధ్యక్షులు శంకరయ్య,కోటేష్ గౌడ్, పల్నాటి భాస్కర్, ప్రదీప్ గౌడ్, ఎర్రవల్లి ప్రవీణ్, గోకర్ వెంకటేష్, బాల్ రెడ్డి ,మేదరి కష్ణ, తొర్రి యాదగిరి, విష్ణుమూర్తి, పుట్టి సురేష్, పుట్టి మహేష్, అశోక్ యాదవ్, నాగారం యాదగిరి, ఉపాధ్యాయులు విద్యార్థుల బందం విద్యార్థులు పాల్గొన్నారు.

సేవ చేసేవారు ఎక్కడైనా రాణిస్తారు

నవతెలంగాణ -జహీరాబాద్



ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసేవారు ఎక్కడైనా రాణించగలుగుతారని లతా రాజా ఫౌండేషన్ చైర్మన్ కేకే రాజా అన్నారు. గురువారం సంగారెడ్డిలోని ఎల్ న్ కన్వెన్షన్‌లో జహీరాబాద్ ప్రాంతానికి చెందిన డిక్కీ చైర్మన్ వ్యాపారవేత్త కాంగ్రెస్ పార్టీ నాయకులు జనార్ధన్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం కష్టజీవుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నటువంటి వారు నిజమైన నాయకులని అన్నారు. అలాంటి వారికి తమ సంస్థ ప్రతిసారి గుర్తించి వారికి సన్మానించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందినటువంటి వివిధ రంగాల్లో ప్రావీణ్యం సాధించినటువంటి నాయకులు ప్రముఖులు మేధావులు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల అలసత్వంపై ఎంపీటీసీల ఆగ్రహం

- అధికార పార్టీ అండదండలతో అవిశ్వాసం కోసం
- కోర్టు స్టే తెచ్చిన ఎంపీపీ గజ్జల సాయిలు
- అభివృద్ధి గుర్తుకు రానిది స్టే తేవడం ఎలా సాధ్యమైందన్న ఎంపీటీసీలు



నవతెలంగాణ-మిరుదొడ్డి

అధికారుల అలసత్వంపై ఎంపీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీపీ గజ్జల సాయిలుపై ఎంపీటీసీ సభ్యులు అవిశ్వాసం పెడితే కావాలనే అధికారులు అవిశ్వాసం కాకుండా ప్రయత్నాలు చేస్తున్నారని వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు మండిపడ్డారు. మిరుదొడ్డి మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీటీసీ సభ్యులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చట్ట ప్రకారం ఎంపీపీ గజ్జల సాయిలు పై అవిశ్వాసం పెడితే, చట్టంలో ఉన్న లొసుగులను ఆధారం చేసుకుని ఎంపీపీ గజ్జల సాయిలు అవిశ్వాసం పెట్టకుండా చూస్తున్నారని ఆరోపించారు. గ్రామాలను అభివృద్ధి చేయడానికి ఆలోచించని ఎంపీపీ సాయిలు నేడు అవిశ్వాస తీర్మానం చేయగానే కోర్టు స్టే తీసుకురావడం సరికాదని మండిపడ్డారు గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వ నుండి నిధులు కేటాయించాలని అన్నారు. నిధులు మంజూరు చేయకపోవడం మూలంగానే ఎంపీపీ పై అవిశ్వాస తీర్మానం చేయడం జరిగిందని ఎంపిటిసిలు ధ్వజమెత్తారు. మండల పరిషత్ నిధులు దుర్వినియోగం చేశారని, ఎంపీటీసీలు ఆరోపించారు. ఇప్పటికే రెండుసార్లు అవిశ్వాసం పెట్టేందుకు అధికారులు సమయం కేటాయించి, వాయిదా వేయడం పట్ల ఎంపీటీసీ సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. అధికారుల తీరుపై త్వరలోనే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లక్ష్మి, నర్సింలు, బాల మల్లేశం, శ్రీనివాస్, రాజవ్వ లక్ష్మి, లలిత పలువురు పాల్గొన్నారు.

ఎడ్ల గురువారెడ్డి సేవలు చిరస్మరణీయం

- చాడ వెంకటరెడ్డి సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, సిద్దిపేట మొట్ట మొదటి శాసనసభ్యులు ఎడ్ల గురువారెడ్డి సేవలు మరవలేనివని, చిరస్మరణీయంగా గుర్తిండిపోతాయని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సిద్దిపేట మున్సిపల్ చైర్ పర్సన్ కడవేర్గు మంజుల రాజనర్సు అన్నారు. గురువారం ఎడ్ల గురువారెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట ప్రాంతం అభివృద్ధి చెందిందంటే మొదట బీజం వేసింది ఎడ్ల గురువారెడ్డి అని, ఆయన మొట్టమొదటి ఎమ్మెల్యేగా ఎన్నికైన తరవాత సిద్దిపేటకు కరెంటు తీసుకువచ్చారని, అదే విధంగా పేద విద్యార్థులకు, మారుమూల గ్రామాల వారికి ఉన్నత విద్య అందాలని సిద్దిపేటకు డిగ్రీ కళాశాలను మంజూరు చేపించి స్థాపించారని ఆయన గుర్తు చేశారు. ఎమ్మెల్యే గా, ఎమ్మెల్సీ గా పని చేసినప్పటికీ సాదాసీదా జీవితాన్ని గడిపారని, అదే విధంగా తనకు వచ్చిన వేతనాన్ని డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఇచ్చే వారని, తాను పదవి దిగిన తర్వాత వచ్చిన పెన్షన్‌ను భారత కమ్యూనిస్టు పార్టీకి ఇచ్చే వారని, ప్రజలకోసం, సిద్దిపేట ప్రాంతం కోసం నిరంతరం ఆలోచించిన గొప్ప నాయకులు ఎడ్ల గురువారెడ్డి అని కొనియాడారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, ప్రెస్ అకాడమీ జిల్లా అధ్యక్షులు రంగాచారి, మాజీ జెఏసి చైర్మన్ పాపయ్య, సిపిఐ సీనియర్ నాయకులు ఎడ్ల వెంకటరామిరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కిష్టపురం లక్ష్మణ్, కనుకుంట్ల శంకర్ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈరి భూమయ్య, పిట్ల మల్లేశం, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ నాయకులు బేక్కంటి సంపత్, బిక్షపతి, ప్రసన్నకుమార్, సుధాకర్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రైవేట్‌లో పుస్తకాలు అమ్మేవారిపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఆముదాల రంజిత్ రెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల కేంద్రంలో ఉన్న పలు ప్రైవేటు విద్యాసంస్థలలో పుస్తకాలను అమ్మేవారిపై విద్యా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఆముదాల రంజిత్ రెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కమిటీ సమావేశంలో ఆముదాల రంజిత్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ విద్యా సంస్థలో పుస్తకాల తోపాటు యూనిఫామ్ లను బహిరంగంగా అమ్ముతున్నారని తెలిపారు. విద్యాశాఖ అధికారులు పాఠశాలలలో తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని కోరారు. అడ్మిషన్ల పేరుతో విచ్చలవిడిగా వసూలు చేస్తున్న ఫీజులను కూడా అరికట్టాలని డిమాండ్ చేశారు.తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రైవేట్ విద్యా సంస్థలలో తనిఖీలు చేయాలన్నారు. తనిఖీలు చేయకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రతి ప్రైవేట్ విద్య సంస్థలలో తామే తనిఖీలు చేసి పుస్తకాలు అమ్ముతున్న వాటిని బయటికి తీస్తామని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు తాడూరి భరత్ కుమార్,తుమ్మ నరేష్,శివ,అనిల్, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతాం

- రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీబాయి



నవతెలంగాణ-గజ్వేల్

వేజ్ నాన్ వెజ్ మార్కెట్లో ప్రయాణికులకు సౌకర్యం కోసం ప్లాట్ ఫారం విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని రాష్ట్రం మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మి భాయ్ అన్నారు. గురువారం వేస్ నాన్ వెజ్ మార్కెట్ కు వచ్చిన రాష్ట్ర డైరెక్టర్ దృష్టికి స్థానిక మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని ముఖ్యంగా కళాశాలలు పాఠశాలలు ప్రారంభం కావడంతో విద్యార్థులు విద్యార్థులకు రోడ్లపై ఇబ్బంది కలుగుతుందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి గజ్వేల్ ప్రజలకు ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా సాధ్యమైనంత వరకు సహకరిస్తామని ఆమె అన్నారు. స్థానిక డిపో మేనేజర్ సురేఖ ఈ విషయంలో లిఖితపూర్వకంగా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుపోవాలని మార్కెటింగ్ డైరెక్టర్ సూచించారు. మార్కెట్ కు ఎదురుంగా ఉన్న ఇనుప జాలీలు తొలగిస్తే సరిపోతుందని నర్సారెడ్డి వివరించారు. దీంతో బస్సులు లోపలికి వచ్చి మళ్లీ పోతాయని ప్రయాణికులకు సైతం మార్కెట్లో ఉండేందుకు కొంత సులువుగా ఉంటుందని ఆయన చెప్పారు. దీనిపై పరిశీలిస్తామని మార్కెటింగ్ డైరెక్టర్ వివరణ ఇచ్చారు. ఈ సమావేశంలో డిడిఏఫ్ పద్మ హర్ష, గజ్వేల్ మార్కెట్ కార్యదర్శి జాన్ వెస్లీ, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్ డిపో మేనేజర్ సురేఖ, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, మోహన్ తదితరులు ఉన్నారు.

ఆరు గ్యారెంటీలను ఎగగొట్టేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం

నవతెలంగాణ -నంగునూరు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలలో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఇళ్ల స్థలాలు ఇచ్చి పక్క ఇల్లు కట్టిస్తారనుకుంటే ఆశలు అడియాశలు అయ్యాయని విమర్శించారు.నాలుగు వేల రూపాయల పింఛన్లు ఇస్తారని, స్త్రీలందరికీ 2 500 ఇస్తామని, 500 కు గ్యాస్ సిలిండర్ ఇస్తామని, అన్ని రంగాల్లో గల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, రైతు భరోసా రైతు బంధు ఎకరాకు 15000 వేస్తామని చెప్పి హామీలు నెరవేరడం లేదన్నారు. బ్యాంకు రుణాలు రైతులకు రెండు లక్షల వరకు ఒకే సారి మాఫీ చేస్తామన్నారన్నారు. గ్రామీణ అభివద్ధి కొరకు ప్రజావాసరాలకు సంబంధించి అన్ని మౌలిక సదుపాయాలతో కూడిన అభివృద్ధి చేస్తామని చెప్పారన్నారు.

ఆయిల్ ఫామ్ తోటను సందర్శించిన అధికారులు



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం జనగామ గ్రామంలో గురువారం జిల్లా ఆయిల్ ఫామ్ అధికారి శంకర్ ఆధ్వర్యంలో రైతు వడియాల ప్రభాకర్ ఆయిల్ ఫామ్ తోటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంప్రదాయ నూనె గింజల కంటే ఆయిల్ పంట నూనె గింజలు దిగుబడి నాలుగు నుంచి ఐదు రెట్లు ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ మొక్కలు నాటిన తర్వాత నాలుగు సంవత్సరాలు కాపు మొదలై 30 సంవత్సరాల వరకు దిగుబడి ఉంటుందని తెలియజేశారు. చీడపీడల బెడద చాలా తక్కువగా ఉంటుందని అన్నారు. ఇతర పంటలలాగా ధాన్యం ఆరబెట్టడం, టూర్పాల పట్టడం వంటి సమస్యలు ఆయిల్ ఫామ్ తోటలో ఉండవని తెలిపారు. ఇతర పంటల కంటే ఆయిల్ ఫామ్ తోట ద్వారా ఏడాదికి ఒక ఎకరంలో లక్ష రూపాయల వరకు ఆదాయం వస్తుందని అన్నారు. కాబట్టి రైతులు ఆయిల్ ఫామ్ సాగుకు మొగ్గు చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగరాజు, ఏఈఓ శ్రీలత, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ రవళి, డ్రిప్ కంపెనీ అధికారులు భరత్, నరేష్ , మాజీ సర్పంచ్ బొడ్డు ఈశ్వర్, గ్రామస్తులు పరుశరాములు రైతులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండలం మల్చేర్ తండా, రేగొండ, గోవర్ధనగిరి గ్రామాల్లో గురువారం ఏఎన్ఎం చంద్రకళ, హెల్త్ అసిస్టెంట్ కొమురయ్య ఆధ్వర్యంలో వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చేది వర్షాకాలమని మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా వంటి సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాప్తి చెందే అవకాశం ఉందని అన్నారు. వీటివల్ల వాంతులు, విరేచనాలు డిహైడ్రేషన్ వస్తుందని తెలియజేశారు. కాబట్టి వర్షాకాలంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. కలుషితమైన నీటిని తాగరాదని, తప్పని సరిగా నీటిని వేడి చేసుకుని తాగాలని, వేడి వేడి పదార్థాలు తీసుకోవాలని తెలియజేశారు. ఇంటి ఆవరణలో చెత్తాచెదారం పెరగకుండా చూసుకోవాలని, నీటి తొట్లలో నీరు నిల్వ ఉండకుండా ప్రతి శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే నిర్వహించుకొని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వనజ, పంచాయతీ సెక్రటరీలు చిరంజీవి, రవీందర్ నాయక్, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి, జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు వంటేరు లింగారెడ్డి, రామిని చంద్రయ్యల జ్ఞాపకార్థం వారి కుమారులు వంటేరు సిద్దారెడ్డి రూ.10000, రామిని వీరేశం రూ.11000లు విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మీనా ఆంజనేయులు మాట్లాడుతూ పాఠశాలలో 10 జిపిఎస్ సాధించిన ధారావత్ గణేష్‌కు 10 వేల రూపాయలు. 9.7 జిపిఎస్ సాధించిన బర్మా అభిరామ్ కు 5 వేల రూపాయలు, 9.0 జిపిఏ సాధించిన ఆరే మంజునాథ, బోదాసు అఖిల, నందన బోయిన అంజలి, లకు 2000,రూపాయల చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని అందించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందించిన వంటేరు సిద్ధారెడ్డి, రామిని వీరేశం, లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లు సుజాత, రజిత, మహిళా సమైక్య సంఘం అధ్యక్షురాలు బండి పద్మ, ఉపాధ్యాయులు మహేష్, రాజు, లక్ష్మీనారాయణ, ప్రశాంత్, రాజమణి, భారతి, విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-మద్దూరు: అంటు వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో రామ్మోహన్ అన్నారు ఈ సందర్భంగా మండలం లోని సలాక్ పూర్ ,రేబర్తి ,గ్రామాలలో ప్రజలకు అంటువ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ఉన్నందున ప్రజలు మురుగునీరు నిలవకుండా చేసుకోవాలని. మురుగునీరు ఎక్కువ నిలవడం వలన దోమలు ఎక్కువ వ్యాప్తి చెంది మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా రోగాలు వస్తాయని ఆయన తెలిపారు. అదేవిధంగా త్రాగునీటి ద్వారా సంక్రమించే వ్యాధులపై తన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి మాధవ్ జాదవ్, కిరణ్ కుమార్ డాక్టర్ స్టువర్డ్సన్, ఏఎన్ఎం మల్హోత్రి, అంగన్వాడీ టీచర్ జ్యోతి, నిర్మల,ఆశ కార్యకర్తలు కనక లక్ష్మి,కవిత,ఫీల్డ్ అసిస్టెంట్ ఐలయ్య,స్వయం సహాయక సంఘాలు మహిళలు గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యలో రాణించి ఉన్నత స్థానంలో నిలవాలి

- హుస్నాబాద్ ఎంపీపీ మానస సుభాష్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

విద్యార్థులు విద్యారంగంలో రాణించి ఉన్నత స్థానంలో నిలవాలని హుస్నాబాద్ ఎంపీపీ లకవాత్ మానస సుభాష్ అన్నారు. బుధవారం హుస్నాబాద్ మండలంలోని మీర్జాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు దుస్తులను, పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మానస మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరంలోకి అడుగుపెడుతున్న విద్యార్థులకు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఉత్సాహంతో విద్యార్థులందరూ చదువుల్లో రాణించాలని సూచించారు.

పోతారం ఎస్‌లో పుస్తకాల పంపిణీ

హుస్నాబాద్ మండలంలోని పోతారం ఎస్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, హుస్నాబాద్ జిల్లా పరిషత్ పాఠశాలలో డిబిసిడిఓ బి సరోజ విద్యార్థిని, విద్యార్థులకు నోట్ బుక్స్, యూనిఫార్మ్, టెక్స్ట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వేణుగోపాల్ రెడ్డి, హుస్నాబాద్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మనీల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.